JESUS REDEEMS MINISTRIES

# యవ్వనస్తుల ప్రపంచం

నవంబర్ 2023



ద్రోహము చేసి దూరముగా పరిగెత్తిన కూడా,
ప్రభువా అని అంగలార్చి పిలిచినట్లయితే వెంటనే...

# గుర్తుచేసుకొనును

## ప్రియమైన యవ్వహృదయములకు ప్రియమైన శుభములు!

# ప్రార్థన ద్వారము



Johnయొక్క తండ్రిగారు ఒక బొగ్గు గనిలో పనిచేసేవాడు. ప్రతిరోజు ఆ బొగ్గు గనిలో పనికి వెళ్లేముందుకు అక్కడున్న చిన్న ఆలయమునకు వెళ్ళి ప్రార్థించి వదిలి వెళ్లేవాడు. John దీనిని చాలా రోజులు చూసి, ఒకరోజు తన తల్లిగారి వద్దకు వెళ్లి, "నాన్నగారు ఏమి చేస్తున్నారు" అని అడిగాడు. "నాన్నగారు యేసువద్ద ప్రార్థించుచున్నారు, నీవు అలాగ ప్రార్థించినట్లయితే దేవుడు నీతో కూడ ఉంటారు." అని అమ్మగారు చెప్పి పంపించారు. కొన్ని సంవత్సరాలు గతించిపోయింది. Johnయొక్క తండ్రిగారు తల్లిగారు ఇద్దరు మరణించారు. కొద్ది రోజులకు తరువాత, John, తన యొక్క తండ్రిగారివలె ఆ బొగ్గుగనిలో చేరి పనిచేస్తున్నారు. ప్రతిరోజు ఆ చిన్న ఆలయమునకు వెళ్లి, "Jesus నేను John వచ్చియున్నాను" అని ఒక చిన్న ప్రార్థనను చేసేవాడు. ఒక రోజు బొగ్గు గని సొరంగములో పనిచేయుచున్నప్పుడు, ఏర్పడిన దుర్ఘటనలో John శరీరం పెద్దమొత్తంలో బాధించబడి, ICUలో చేర్చబడ్డాడు. ఒళ్ళంతా ఏర్పడిన భయంకరమైన గాయములచేత చేతులు, కాళ్ళు కదల్చలేకుండా పడుకొనియున్నాడు. ఆ పరిస్థితిలో "నేను ఆ చిన్న ఆలయమునకు వెళ్లలేకపోవుచున్నానే" అని కలతచెందుతూ ఉన్నాడు. అప్పుడు అకస్మాత్తుగా ఒక రోజు ఆ ICU గదిలో ఒకరు వస్తున్నట్లు గ్రహించాడు. అదే సమయమందు అతని చెవిలో, "John నేను Jesus వచ్చియున్నాను" అన్న ఒక శబ్దము వినబడింది. అతడు ఆ శబ్దమును విన్నవెంటనే మిక్కిలి సంతోషపడి ఆనందపడ్డాడు. ఆ సమయము యేసు అతనిని ముట్టి స్వస్థపరచారు.







నాకు ప్రియమైన యవ్వనస్థుడా! నీవు ప్రభువు కొరకు చేసిన ఏ ఒక్క పనిని దేవుడు మరువడు. మనుష్యులు నిన్ను మరచినను, ఆయన నీ మీద తలంపుతో ఉన్నారు. ఎందుకనగా, ఆయన రక్తము చిందించి నిన్ను పొందుకొనినందువలన, నీవు ఆయనకు సొంతము. నిన్ను ఎవ్వరు ఆయన చేతినుండి లాగివేసి వేరు చేయలేరు.

**నీవు ఆయనయొక్క ఆస్తి, నీవు ఆయన యొక్క సంపద,**
**నిన్ను లోకము చులకనగా చూడవచ్చు,**
**నిన్ను నీ బంధువులు నిర్లక్ష్యం చేయవచ్చును.**
**కాని నీవు ఆయన చేతిలో అలంకరించబడిన కిరీటము,**
**ఆయన చేతిలో రాజకీయమకుటముగా ఉండెదవు!**

దేవుడికి నీవు ముఖ్యము!
ఆయన పనికి నీయొక్క అప్పగింపు అవసరము!
పనిచేయి, వీరుడిలాగ!

క్రీస్తు పరిచర్యలో
అవినాష్

# యెఫ్తా



"లేఖనాల కథాపాత్రలు" అన్న శీర్షికలో గడచిన నెలలో ఒత్నీయేలు, ఏహూదు, షమ్గరు, దెబోరా, గిద్యోను వంటి న్యాయాధిపతులను గురించి మీరు చదివి తెలుసుకున్నారు. ఈ నెల మనము చూడబోయే న్యాయాధిపతియొక్క పేరు "యెఫ్తా". న్యాయాధిపతులు 11, 12వ అధ్యాయములలో ఈయనను గురించి వ్రాయబడియున్నది.

## పరిచయం

- 'యెఫ్తా' అన్నదానికి 'ఆయన తెరచును' అని అర్థము. ఇతను గిలాదుకు ఒక పరస్త్రీకి కలిగిన కుమారుడు.
- ఇతడు ఇశ్రాయేలుయొక్క 7వ న్యాయాదిపతిగా ఉండి 6 సంవత్సరములు న్యాయమును విచారించాడు.
- తల్లిగారు ఒక వేశ్య అయినందువలన వారసత్వ ఆస్థిలో ఈయనకు భాగము లేదు అని చెప్పి తన సహోదరులచేత ఇంటినుండి వెలివేయబడినాడు (న్యాయాధిపతి 11:1-2).
- అందువల్ల ఇతడు టోబు దేశమున నివాశమున్నాడు. ఇతనికి ఒకే ఒక కుమార్తె ఉండెను.
- కాని ఇతను పరాక్రమశాలిగాను యుద్ధ నైపుణ్యములు తెలిసిన వీరుడిగాను ఉండుటను తెలుసున్న ఇతని కుటుంబస్తులు తిరిగి వచ్చి అమ్మోనీయులతో యుద్ధము చేయుటకు తమయొక్క సైన్యములను నడిపించునట్లు అతనిని వేడుకున్నారు.

## ప్రత్యేక నైపుణ్యాలు

- యెఫ్తా తన పనులన్నింటిని ప్రభువుయొక్క సన్నిధిలో తెలియజేసే అలవాటుగలవాడుగా ఉన్నాడు. (న్యాయాధిపతులు 11:11).
- తాను మ్రొక్కుబడిని నెరవేర్చే మనిషిగా ఉన్నాడు. అతడు దేవుని వద్ద చేసిన మ్రొక్కుబడి నిమిత్తము తనయొక్క ఒకే కుమార్తెను కన్యగానే ఉండునట్లు ప్రభువుకొరకు అప్పగించాడు. (న్యాయాధిపతి. 11:30-39).
- యుద్ధమును ఆపివేయుటకు అమ్మోనీయుల రాజుతో స్థానాధిపతులను పంపి సంధి చేయుటకు ప్రయత్నించాడు. (న్యాయాఢిపతులు. 11:14-27).
- విశ్వాసవీరుల పట్టికలో ఇతను చేర్చబడియున్నాడు. (హెబ్రీయులకు. 11:32)
- దేవునియొక్క ఆత్మచేత నడిపింపబడుటకు తనను అప్పగించుకున్నాడు (న్యాయాధిపతులు. 11:29).
- సమ్సోను వలె యెఫ్తా దేవునియొక్క శక్తివంతమైన సాధనముగా ఉన్నాడు.
- యెఫ్తాయొక్క ప్రత్యేకత, అతనికి దొరికిన విజయములు, సౌలుయొక్క పాలనకాలము వరకు కొన్ని సంవత్సరముల వరకు అమ్మోనీయుల సైన్యమును ఆపివేసింది.



## బలహీనత

యెఫ్తా పర్యవసానములను గురించి ఆలోచించకుండా చేసిన మ్రొక్కుబడి అతనిని మాత్రముకాకుండా తనయొక్క కుటుంబమును మిక్కిలి దుఃఖములో త్రోసివేసింది. ఇందువలన యెఫ్తాయొక్క కుమార్తె తనయొక్క జీవితమంత పురుషుడిని ఎరుగకుండెను. (న్యాయాధిపతులు. 11:30-39). అతనికి సంతతి లేకుండా పోయింది.

# తలను ఎత్తుకొనునట్లు చేసెను!



క్రైస్తవ కుటుంబములో జన్మించి, క్రైస్తవ సాంప్రదాయములో పెంచబడిన, లేత యవ్వన ప్రాయంలో మత్తు పదార్థాలకు బానిసయైనందువలన, పాఠశాలలోను, సమాజములోను తృణీకరించబడి, ఒంటరితనమును అనుభవించినప్పుడు, దేవుని సేవకుని ద్వారా దేవుడు జోక్యంచేసుకొని, ఈ రోజు అన్ని పాపపు అలవాట్లనుండి విడుదలను పొందుకొని, ప్రభువు కొరకు వైరాక్యముగా ఉండే యవ్వనస్థుడి జీవితములో కలిగిన మార్పులు ఏమి అనునది ఆయన వద్దనే అడిగి తెలుసుకుందామా?

### మీ యొక్క చిన్ననాటి ప్రాయమును గురించి చెప్పండి?

నా యొక్క పేరు రోషన్. నేను వేలూరులో ఒక క్రైస్తవ కుటుంబములో పుట్టి పెరిగాను. నాయొక్క తండ్రిగారు CMCలో అటెండరుగా పనిచేయుచున్నారు. నా తల్లిగారు ఇంట్లో ఉన్నారు. నాకు ఒక తమ్ముడు, అతడు B.A. మొదటి సంవత్సరము చదువుచున్నాడు. క్రైస్తవ కుటుంబములో జన్మించినందువలన నా తల్లిదండ్రుల యొక్క బలవంతమువలన ఆలయమునకు చక్కగా వెళ్ళి వచ్చేవాడిని, క్రీస్తును గురించిన జ్ఞానము ఏది లేదు. సంఘమునకు వెళ్ళిన ఆరాధన ముగిసే వరకు ఉండకుండా, మధ్యలోనే లేచి వచ్చేవాడిని. ఇలాగే నా యొక్క బాల్య ప్రాయము ఉండేది.

### సరే... మీ యొక్క పాఠశాల చదువు మరియు యవ్వన ప్రాయము గురించి చెప్పండి?

నేను పాఠశాలలో చదివేటప్పుడు కొంతమంది స్నేహితులతో చేరి కొన్నిరకాలైన తప్పుడైన పనులను చేయుటకు ప్రారంభించాను. ఇందువలన నా తల్లిదండ్రులకు చాలా అవమానమును తీసుకొనివచ్చాను. 9వ తరగతి చదివేటప్పుడు త్రాగుడు, పొగత్రాగడం వంటి అలవాట్లకు బానిసనయ్యాను. 11వ తరగతి చదివేటప్పుడు, ఇంక ఒక మెట్టు ఎక్కి గంజా వంటి మత్తు పదార్థాలకు బానిసనయ్యాను. “గంజా ఉపయోగించేటప్పుడు మాత్రమే జాలీగ ఉండేది, ఇదేకదా ప్రపంచం” అనే విధంగా నాలో ఒక తలంపు ఉండేది. ఒక రోజు నేను మత్తు పదార్థమును ఉపయోగించుట నా తల్లిదండ్రులకు తెలిసింది, నాకు వారికి మధ్యలో గట్టి మాటలయుద్ధము జరిగింది. నేను మా అమ్మగారిని కొట్టేసాను. అంత పెద్ద సమస్యగా మారిపోయింది. అప్పుడప్పుడు ఈ విషయంపైన ఇంట్లో సమస్య తలెత్తుటకు ప్రారంభించింది.

### ఒకే... తరచూ సమస్య వచ్చి... మీరు పాఠశాలకు సక్రమముగా వెళ్ళి చదివేవారా?

చెప్తాను... నన్ను పాఠశాలనుంచి డిస్మిస్ చేసేశారు. నన్ను పాఠశాలకు పంపుటకు తల్లిదండ్రులు ఇష్టపడలేదు. నా కన్నవారు నన్ను ఎవరివద్దను చేరుటకు, మాట్లాడుటకు అనుమతించకుండా ఇంట్లో ఉంచుకున్నారు. అప్పుడు నేను చాలా ఒంటరితనాన్ని అనుభవించాను. ఇక్కడుంటే స్నేహితులతో కలిసి బాగుపడడు అని తలంచి, కర్నాటకలో వసతిగృహముగల ఒక హాస్టలులో 3 సంవత్సరాల Diploma Course చదువుటకు నన్ను చేర్పించారు.

### సూపర్.... అలాగైతే మీ యొక్క కళాశాల చదువును కొనసాగించి చదివి ఉంటారు... మీయొక్క చెడ్డ అలవాట్లు మారి ఉంటుంది అంతే కదా?

లేదు... కళాశాలలో చేరిన మొదటిరోజే మత్తు పదార్థాలకు అలవాటు పడిన ఒకడు నాకు స్నేహితునిగా దొరికాడు. నాకు చాలా సంతోషం. దానికొరకే నేను కళాశాలకు వెళ్ళాను. అక్కడ నా యొక్క చెడ్డ అలవాట్లు ఎక్కువవుతూనే ఉనింది. ఒకరోజు మత్తుమందును వేసుకొని వీడియో ఒకటి చూస్తున్నప్పుడు, స్నేహితులైనటువంటి మా మధ్యలోనే జగడము వచ్చి ఒకరిని ఒకరు కొట్టుకున్నాము. ఇది కళాశాలలో తెలిసి, నన్ను కళాశాలనుండి  తొలగించి, ఇంటికి పంపివేశారు.

### అచ్చచ్చో... మరలా తొలగింపా! దాని తరువాత మీ యొక్క జీవితములో ఏదైనా మార్పు కలిగినదా?

నేను కళాశాలనుంచి మధ్యలో తొలగించబడటము ఇంటికి వచ్చినదానిని చూసి నా యొక్క అమ్మగారు బాగా ఏడ్చారు. ఇక్కడుంటే ఇలాంటి పనులు చేస్తాడని, అక్కడికెళితే మార్పు ఏర్పడుతుంది అని పంపితే, అక్కడు కూడా దీనినే చేస్తున్నాడే అని చాలా ఏడ్చారు. అమ్మా బాగా ఏడ్చింది నాకు బాగ కష్టముగా ఉన్నింది. అమ్మా ఏడ్చినప్పుడు నాకు చాలా కష్టముగా ఉండేది. ఒక రోజు ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు, “నేను ఎందుకు ఇలా ఉన్నాను? దీని వల్ల సమస్యకు పైగా సమస్య వచ్చుచున్నదే?” అని నాలో చిన్నదిగా ఒక ఆలోచన వచ్చుటకు ప్రారంభించింది. ఆ పరిస్థితిలో నా అమ్మగారు ఇంకా నన్ను ప్రార్థించేలా చేశారు. అప్పుడే ప్రార్థించుదాం రండి కార్యక్రమము ప్రారంభించి జరుగుచున్నది. దానిని మేము కుటుంబముగా చూశాము. ఒకరోజు మోహన్ అంకుల్ “మీరు ఒక కష్టములో ఉన్నారు, మీ యొక్క



హృదయము విరిగిపోయి యున్నది” అని చెప్పారు. అప్పుడు నేను కార్యక్రమమును చూస్తూనే అన్నం తింటూనే ఉన్నాను. అప్పుడు నా మీద దేవుని ప్రసన్నత దిగుటను నేను గ్రహించాను. నా కన్నులలోనుండి, చారలు చారలుగా కారింది. నా వల్ల అదుపుచేయలేకుండా 15 నిమిషములు ఏడ్చాను. వెంటనే అమ్మగారు వచ్చి “ప్రభువు నీతో ఉన్నారు, ప్రభువు నిన్ను ముట్టుచున్నాడు, నీవు ఈ చెడు అలవాటునుండి మారిపోయావు, నిన్ను కళాశాలనుండి త్వరలోనే పిలుస్తారు” అని చెప్పారు.

### Wow...! యేసు మిమ్మల్ని ముట్టారు దాని తరువాత మీరు కళాశాలకు వెళ్ళారా?

నేను ప్రార్థించుదాం రండి కార్యక్రమమును చూచుటను కొనసాగించాను. లాక్డౌన్ కొంచెం కొంచెముగా సడలింపు వచ్చింది.





కళాశాలనుంచి ఫోన్ చేసి పిలిచారు. 3వ సంవత్సరము చదువుచున్నప్పుడు బహిష్కరించారు. చదువును కొనసాగించాలంటే 20,000 రూపాయలు అపరాధము చెల్లించి (Penalty) చదువును కొనసాగించవచ్చును, లేదా TC తీసుకొని వెళ్ళండి అని చెప్పారు. నేను రూపాయి 20,000 కట్టి చదువుటను కొనసాగించాను. దేవునియొక్క కృపతో 3 సంవత్సరాల డిప్లొమా చదువును చదివాను. దాని తరువాత కొంచెము రోజులు X-ray టెక్నిషియన్గా పనిచేశాను.

## అద్భుతం.... చదువుని కొనసాగించారు.... దాని తరువాత మీకు మత్తు పదార్థాల పైన ఏదైన కోరిక కలిగిందా?

లేదు... దాని తరువాత ఈ రోజు వరకు ఎటువంటి మత్తు పదార్థాలమీదనో, సిగరెట్టు మీదనో కోరిక కలిగినదే లేదు. దేవుడు నన్ను సంపూర్తిగా విడిపించారు. న ేను యేసుని అంగీకరించిన తరువాత, ఎక్కువగా ప్రార్థించుటకు ప్రారంభించాను. మరలా నేను వేలూరుకి వెళ్ళాను. ఎక్కడైతే అవమానించబడి తలవంచుకొని బయటికి వెళ్ళానో, అదే స్థలమందు తీసుకొని వచ్చి, ప్రార్థించే మంచి ఐక్యతను తీసుకొనివచ్చి నేను సిగ్గుపడిన స్థలములో నా తలను హెచ్చించి ఉంచారు.


## బాగుంది...! తలదించుకున్న స్థలములో తలను పైకెత్తిన దేవునికి ఏమి చేశారు?

మేము కొంతమంది యవ్వనస్థులుగా కలిసి సువార్తను ప్రకటించుటకు ప్రారంభించాము. నేను X-Ray టెక్నిషియన్గా పనిచేసినప్పుడు, చికిత్సకొరకు వచ్చేవారికి యేసుని గురించి చెప్పి కరపత్రములను అందించేవాడిని. పాతవి అన్ని గతించిపోయేను; అన్ని నూతనమైనవాయెను అన్నటువంటి మాటనుబట్టి ప్రభువు నన్ను క్రొత్త జీవితములోనికి నడిపించి తనయొక్క సువార్త పరిచర్యను ధృఢసంకల్పముతో కొనసాగించుటకు ఉపయోగించుచున్నారు. అవకాసము దొరికిన స్థలమంతా సువార్తను ప్రకటించుచువచ్చుచున్నాను. ప్రస్తుతము నేను ఒక చిన్న పనిని చేస్తూనే ప్రభువు యొక్క పరిచర్యను చేస్తూ వస్తున్నాను.

## యవ్వనస్థులకు ఏమి చెప్పుటకు కోరుచున్నారు?

ఈ రోజులలో చాలా మంది యవ్వనస్థులు లోకసంబంధమైన విషయములలో నిరుపయోగమైన పనులలో పాలుపంచుకొని తమయొక్క జీవితమును చెరుపుకొనుచున్నారు. అయితే క్రీస్తును తెలుసుకునే జ్ఞానములో ఎదిగేటప్పుడు క్రీస్తయినవాడు అన్నిరకాలైనటువంటి పాపములనుండి విడిపించి, ఆయన యొక్క అన్నిరకాలైనటువంటి సత్యములలోను, నిత్య జీవములోను నడిపించును. యవ్వన ప్రాయము మిక్కిలి ముఖ్యమైన ప్రాయము. ఆ ప్రాయమును కోల్పోయినట్లయితే దానిని పొందుకొనుట చాలా కష్టము. యవ్వన ప్రాయములో క్రీస్తును ఎరిగి ఆయన యొక్క వాక్యమును బట్టి నడుచుకొనునప్పుడు ప్రభువు పరిశుద్ధపరచి సకలవిధమైనటువంటి ఆశీర్వాదముతోను నింపును. యవ్వన ప్రాయములో నిన్ను సృజించిన వానిని తలంచుకొను అని లేఖనము చెప్పుచున్నది. యవ్వన ప్రాయములో ప్రభువును వెదకండి! ప్రభువుతో ఎల్లప్పుడు సంతోషించండి!

**ప్రియమైన యవ్వనస్థులారా! మీరు ఎటువంటి పాపపు అలవాట్లలో ఉండినను, యేసు వాటన్నిటినుండి విడుదలననుగ్రహించి, సహోదరుడు రోషన్ వలె మిమ్ములను అనేకమందికి సాక్షిగా నిలుపును!.**



# పోరాటమును కొనసాగించుడి...
# విజయము నిశ్చయము!



యవ్వన సాధకులకు నాయొక్క ప్రేమపూర్వక శుభాకాంక్షలు. జీవిత ప్రయాణము అనునది అందరికి వెలకట్టలేని ప్రయాణము అవుతుంది. ఈ జీవిత ప్రయాణములో ప్రయాణించు అందరు విజయవంతులు కాలేరు. ఎన్ని ఓటములు మరియు ఏమార్పులు వచ్చినను, వాటిని విజయముకొరకు వేయబడే బాటలుగా మార్చేవారివల్లే మాత్రమే సాధకులుగా మారుటకవుతుంది. అలా సాధకునిగా అభివృద్ధి చెందుచున్న ఒకరియొక్క జీవిత ప్రయాణము మీకొరకు.




దీప్ కాల్రా తనయొక్క యవ్వన ప్రాయములో చదువులో ఎక్కువ శ్రద్ధ చూపించి కళాశాల చదువును ముగించి మంచి జీతముతో కూడిన బ్యాంకులో పనికి కుదిరారు. చేతి నిండా జీతము తీసి ఉత్సాహముతో మూడు సంవత్సరములు గడిపాడు. తరువాత బ్యాంకు పని తనకు తగిన ఉద్యోగము కాదని గ్రహించి, మనసుకు నచ్చిన వేరొక సవాళ్ళు నిండిన ఉద్యోగమును చేయవలెను అని నిర్ణయించుకున్నాడు.

బ్యాంకు ఉద్యోగమును వదిలి మొదటగా ఒక అమెరికా సంస్థ ఒకదానిలో ఉద్యోగములో చేరారు. కొద్ది రోజులకు తరువాత అదికూడ తనకు తగిన ఉద్యోగము కాదని నిశ్చయించుకొని, ఆ ఉద్యోగమునుండి కూడా బయటికివచ్చేశారు. దాని తరువాత దీప్యొక్క ఇంకొక లక్ష్యముగా అమెరికా సంస్థ అయినటువంటి జీ.ఈ క్యాపిటల్లో ఉద్యోగమునకు చేరి ఈ ఉద్యోగములో, Internet or Online మాత్రమే ఇంకా పెద్దగా విప్లవమును ఏర్పరచలేము అనునది దీప్ కాల్రా తెలుసుకొన్నాడు. కాబట్టి తనయొక్క ఇంకొక వ్యాపారము Online-ను ఆధారముగా చేసుకొని నడిపించినట్లయితే, అది పెద్ద మార్పును తనయొక్క మార్గములో తీసుకొనివస్తుంది అనునది గ్రహించి జీ.ఈ క్యాపిటల్ సంస్థలో ఉండికూడా రాజీనామా చేశారు. పూర్తిగా సొంత వ్యాపారమును చేయబోవునట్లుగా నిశ్చయించుకున్నారు.

ఏ వృత్తిని ప్రారంభించుదాం అని దీప్ అన్ని విభాగాలలోను పరిశీలించుచున్నప్పుడు, ఆయన యొక్క శ్రద్ధ విహార యాత్రవైపుగ మళ్ళింది. ఇండియా ప్రజలు తమ యొక్క టికెట్లను పొందుకొనుటకు టికెట్ కౌంటరులో గంటలకొద్ది వేచియుండుటను గమనించిన దీప్, ఈ సమస్యను తీర్చిదిద్ది ప్రజలయొక్క శ్రమ మిగిలిన ప్రయాణమును సులభంగా మార్చే విధంగా ఒక సామాజిక మాధ్యమము ప్రారంభించుటకు నిశ్చయించుకున్నారు. ఒక సంస్థయొక్క నిధులతో తనయొక్క స్నేహితులతో కలుసుకొని ఒక సామాజిక మాధ్యమాన్ని ప్రారంభించారు. తనయొక్క సామాజిక మాధ్యమాన్నికి MakeMyTrip అని నామకరణము చేశారు.

మొదటి రెండు సంవత్సరములు MakeMyTrip సామాజిక మాధ్యమము పెద్దమొత్తంలో ఆదాయమును సాధించలేదు. ఇంకా పెట్టుబడి పెట్టుటకు ఎవరు ముందుకు రాలేదు. సంస్థయొక్క ఆదాయం చాలా మోసకరమైన పరిస్థితిలోనికి నెట్టివేయబడుతూ వచ్చుచున్నది. కాని దీప్ పట్టువదలకుండా పోరాటమును కొనసాగించి ఒక చక్కనైన పరిస్థితికి సంస్థను తీసుకొనివచ్చారు. రోజులు గడిచేకొద్ది తనయొక్క సంస్థ ఓటమిని మరచి, మిక్కిలి వేగవంతముగా అభివృద్ధి సాధించింది. కొన్ని సంవత్సరములలోనే 2,00,000కు పైగా వినియోగదారులను పొందుకొని, అతిపెద్ద ఆదాయమును పొందుటకు ప్రారంభించింది. ప్రయాణము చేసే అందరికి ఒక స్నేహితునిగా మారినది. సంవత్సరములు గడిచేకొద్ది దీప్యొక్క అభివృద్ధి చెందుతూనే వచ్చింది. నేడు ఉన్నతమైన విజయపు బాటలో ప్రయాణమును కొనసాగిస్తున్నది.

ప్రియమైన యవ్వనస్థులారా! మనయొక్క లక్ష్యము ముందుకు కొనసాగే విధంగానే ఉండాలి. ఎటువంటి పోరాటములు వచ్చినను మనయొక్క లక్ష్యము మారకూడదు. పోరాటమును కొనసాగించి ప్రయాణించినట్లయితే మీ యొక్క జీవితము కూడా అనేకులకు విజయ బాటకు మార్గదర్శకముగా ఉంటుంది.

# తొట్రుపాటు ఎందుకు?

Heart Beat

నాకు వయస్సు 17 అవుతుంది. నేను 12వ తరగతి చదువుచున్నాను. మా ఇంట్లో భక్తికి కొరతే లేదు. ఎల్లప్పుడు ప్రార్థన, లేఖన పఠణము ఉంటూనే ఉంటుంది. ప్రభువు కొరకు ధృఢసంకల్పముతో జీవించాలి అని నాకు కోరిక కలదు. కాని కొన్ని సందర్భములలో మొబైల్ చూడటము, వీడియోగేమ్ ఆట్లాడుట వంటి విషయములలో సమయమును వృధా చేయుచున్నాను. ఒక సారి నా స్నేహితుడు నాకు కొన్ని చిత్రపటాలను మొబైల్లో నాకు చూపించాడు. అవి తప్పుడు, అశ్లీల చిత్రాలు అయినందువలన నేను ఒంటరిగా ఉన్నప్పుడు, ఆ తప్పుడైన దృశ్యాలు నాకు గుర్తుకు వచ్చి దానిని మరల చూడాలి అన్న తలంపు, కోరిక వస్తూనే ఉండేది. పరిశుద్ధముగా జీవించాలి అన్న కోరిక ఒక పక్క ఉన్నకూడా ఇవి నా తలంపును బాధించినందువలన, నన్ను కూడా ఎరుగకుండా నేను తొట్రుపాటుపడ్డాను. గడచిన మూడు నెలలుగా, తప్పుడు చిత్రాలను చూచుటకు ప్రారంభించిన నాకు, దానిని వదులుటకు మనసు లేదు. ఒకవైపు "నీవు చేసేది పాపము, ఇది తప్పు" అని నా చెవులో, హృదయములోను ఎవరో చెప్పునట్లుగా తోచుచున్నది. మరో వైపు నీవు ఒక పాపి, తప్పుడైన ఒక యవ్వనస్థుడవు అని తప్పును అంతరాత్మఎత్తి చూపుచున్నది. కొన్ని సందర్భాలలో దీనిని చూడకూడదు, తప్పు అని తోస్తుంది. అయినా కూడా నన్నే ఎరుగకుండా మొబైల్ తీసుకొని తప్పుడైన వీడియోలను చూచుటకు ప్రారంభిస్తాను. దీనివల్ల నేను సరిగ్గా చదువలేకపోవుచున్నాను. ఏమి చేసేదని తెలియడం లేదు. అన్ని పాఠములలోను ఓటమి, భవిష్యత్తు చీకటైనట్లు తోచుచున్నది. నా తల్లిదండ్రులు నీవు చదువును వదిలి వ్యవసాయము చేయాలి అని చెప్పుచున్నారు. నాకు నేనేమి చేయాలి అని తెలియడం లేదు. బాగా చదివి ఒక IT Software Engineer కావలెనని నాయొక్క కోరిక. కాని తప్పించుకోలేని బానిసత్వములో తగులుకొన్నట్లు తోచుచున్నది. నన్ను యేసయ్యా క్షమిస్తారా?

– కెవిన్, విళుపురం.




తమ్ముడు కెవిన్! మీయొక్క వేదన నాకు అర్థమవుచున్నది. ఒకసారి అకస్మాత్తుగ చూసిన దృశ్యము, ఈ రోజు విపరీతముగా మారిపోయింది. మీ లాగ ఈ రోజు చాలామంది యవ్వనస్థులు ఈ పాపములో చిక్కుకొని బయటికి రాలేక, ఒక గాలములో చిక్కుకొన్న చేపవలె తపించుచున్నారు. ఒక సమస్యనుండి బయటికి వచ్చుటకు ప్రయత్నించి, ఇంకొక సమస్యలో పోయి చిక్కుకొనుచున్నారు.

కాని కెవిన్! ఈ పాపపు బావిలో నుండి మీరు నిశ్చయముగా బయటికి వచ్చుటకవుతుంది ధృఢమైన తీర్మానము, నిరంతర ప్రయత్నమే. మొదటగా మీరు ఈ చెడు అలవాట్లనుండి బయటికి రావలెను అని కోరుకొనవలెను. కారణం, ఈ యొక్క బానిసత్వము, మీయొక మానసిక ప్రశాంతతను మాత్రము ప్రభావము

చూపదు. మీయొక్క బలమును, సామర్థ్యమును బాధించి మిమ్ములను లొంగదీసుకుంటుంది. ఇదే మీయొక్క చదువు ప్రభావితం చేయుటకు కారణము.

అనేకులు "ఈయొక్క అలవాటునుండి నేను బయటికి రాలెక పోవుచున్నానే" అని చెబుతారు. కాని వారిని లొంగదీసుకొని పనిచేయకుండునట్లు తినివేసే ఒక బోను ఈ యొక్క పాపపు బానిసత్వము.

ఒక కొండచిలువ వల్ల ఒక జింకను పడగొట్టుటకు కుదరదు, మ్రింగుటకు కుదరదు. కారణం, జింకయొక్క వేగమునకు ముందు కొండచిలువ యొక్క వేగము ఏమిలేదు, నిచ్చెన వేస్తే కూడ అందదు. కాని కొండ చిలువ జింక యొక్క కాళ్ళను ఒడిసి పట్టుకొన్నట్లయితే అవకాశము కలదు. కారణం, కొండచిలువ తాను దాడి చేసే జంతువులను పట్టుకున్న తరువాత, మిక్కిలి వేగముగా ఆ యొక్క జంతును దాని శరీరమును, తోకను ఉపయోగించి చుట్టి, దాని ఎముకలను విరిచివేసే శక్తి కలది. తరువాత దానియొక్క ఊపిరిని ఆపివేసి, తనయొక్క చిన్న నోటిని, పెద్దగా తెరచి ప్రాణములతోనే ఆ యొక్క జీవిని మ్రింగుటకు ప్రారంభించును. ఈ పాపపు అలవాటు ఒక కొండచిలువ లాంటిదే, మనలను బిగిసి పట్టుకుంటే మ్రింగకుండా వదలదు.

**ఈ పాపపు అలవాటునుండి బయటికి వచ్చుటకు కోరుకొన్నట్లయితే మొదటగా మీ యొక్క మొబైల్కి మీకు కొన్ని Rules పెట్టుకొనవలెను.**

- రాత్రి 9:00 గంటలకు పై మొబైల్ Switch Off చేస్తాను.
- Google Settingsలో safe browsing మరియు safe searchను enable చేయండి. ఇది అనవసరమైన సామాజిక మాధ్యమాలకు మిమ్ములను తీసుకొనివెళ్ళదు.
- చదువు సంబందించినదైనను, రాత్రి 9:00 గంటలకు తరువాత, మొబైల్ను ముట్టుకోను.
- కొన్ని అనవసరమైన third party Appsలను Delete చేయవచ్చును.
- Unwanted Videos, Whatsapp, Facebook లేదా Instagram వచ్చినాకూడ చూడను అన్న నిర్ణయమును తీసుకొనండి.
- ఏకాంతములో ఉండుటను సంపూర్తిగా నివారించండి.
- Mobile Settingsలో Digital well beingను on చేసి, అన్ని Appsలకు ఒక చిన్న time set చేయవచ్చును. దానివలన పరిమితికి మించి Use ఉపయోగించుటకు వీలు లేదు.

ఇలా మిమ్ములను ఒక పద్ధతిగా తీసుకొనివచ్చునప్పుడు, మీ ఆలోచనను, హృదయమును మురికి కాకుండా కాచుకొనుటకు అవుతుంది. చదువుమీద శ్రద్ధ చూపించి, మీ కల అయినటుంటి IT Software Engineering అన్నటువంటి కోరికను పొందుకొనవచ్చును. ఎవరైతే ఆత్మలో అలసిపోయి యున్నారో, వారిని సాతాను పాపము చేయుటకు ప్రేరేపించును. చాలా సందర్భాలలో సాతాను శోధించుట, దేవుని కొరకు ధృఢసంకల్పముతో జీవించే వారినే.

కాబట్టి కెవిన్, "యేసయ్యా నా పాపములను క్షమించండి, నన్ను పరిశుద్ధపరచండి, ఇంకా పాపము చేయకుండా కాచుకొనండి" అని ప్రార్థించండి, ప్రతిరోజు అరుణోదయమున లేచి ప్రభువును స్తుతించి, పరిశుద్ధగ్రంథమును చదివి మిమ్ములను పరిశుద్ధాత్మని ఆదీనములోనికి అప్పగించుకొనండి. మీ వల్ల పేద్ద మార్పును పొందుకొనుటకవుతుంది.

అనవసరమైన సమయములలో phone తీసుకొనవలెనని తోచునప్పుడు పరిశుద్ధగ్రంథమును తీసుకుని చదువుటకు ప్రయత్నించండి. గ్రంథమును చదువునప్పుడు ప్రభువు యొక్క వాక్యము మీ యొక్క ఆలోచనను ఆవహించి, హృదయములో ఒక సమాదానమును, పరిశుద్ధతో జీవించవలెను అన్న కోరిక ఇస్తుంది.


"నా పిల్లలారా, క్రీస్తు స్వరూపము మీయందేర్పడు వరకు మీ విషయమై మరల నాకు ప్రసవవేదన కలుగుచున్నది" (గలతీయులకు. 4:19) అని పౌలు అలె, మనయొక్క జీవితములో మనము కూడా యేసు క్రీస్తుని వలె పరిశుద్ధముగా జీవించుటకును, పాత మనిషి యొక్క పోలిక మారి క్రీస్తు యొక్క పోలికచొప్పున రూపాంతరము చెందుటకు దేవుడు కోరుచున్నాడు.

**శత్రువు ఎన్ని సార్లు ఎలా మనలను ఓడించుటకు ప్రయత్నించినను, ప్రభువు మనలను బలపరచి విజయమును పొందుకొనజేయును. ప్రార్థించి అవలంబించండి!!**

# గుర్తుచేసుకొనును



మన జీవితములో కొన్ని విషయములను సుదీర్ఘకాలాన్నికి గుర్తుంచుకుంటాము. కాని కొన్నింటిని కొద్దికాలములోనే మరచి పోతాము. నేడు వేగముగా అభివృద్ధిచెందుతున్న సాంకేతిక పరిజ్ఞానము మనిషి యొక్క జ్ఞాపకశక్తిని రోజురోజుకి దుష్ప్రభావమును చూపిస్తూనే ఉంది అనే చెప్పాలి. సెల్ఫోన్ రాకమునుపు అందరి ల్యాండ్ లైన్ సంఖ్యలను మనస్సులో ఉంచి జ్ఞాపకముగా చెప్పినవారు, ఈ రోజు సన్నిహితులైన 10 మంది సెల్ఫోన్ సంఖ్యలను గుర్తుంచుకోలేక పోవుచున్నాము. యాంత్రికమైనటువంటి జీవితములో ఈ ప్రపంచములో కొన్ని సందర్భములో కన్నవారు పిల్లలను, పిల్లల పెద్దలను తలంచుకొని చూడకుండా మరచిపోవుచున్నారు. ఆ స్థాయికి మనుష్యజాతి వేగముగా వెళ్ళుచున్నది. కాని అన్నింటిని సృష్టించిన దేవుడు ఎల్లప్పుడు మనమీద తలంపుతో ఉన్నారు. నేటి ఆధునిక ప్రపంచములో మీ చుట్టు ఉన్న స్నేహితులు, బంధువులు ఎందుకు కన్నవారు కూడా మరచిపోవచ్చును, కాని మనలను మరచిపోని ఒకరు ఉన్నారు ఆయనే ప్రభువైన యేసు క్రీస్తు.



మనతో సన్నిహితముగా ఉండే బంధాలు కూడ కొన్ని సందర్భాలలో మనలను మరచిపోవచ్చును. దావీదు యొక్క జీవితములో ఆయనయొక్క భవిష్యత్తును గురించిన ఆలోచనలు బాధ్యతలు ఆయన తల్లిదండ్రలకు తోబుట్టువులకు లేకుండా పోయి ఉండవచ్చును. కాని దేవునికి దావీదును భవిష్యత్తును గురించిన ప్రణాళిక ఉద్దేశము ఉండెను. మీరు హెచ్చించబడిన స్థితిలో ఉన్నప్పుడు మిమ్ములను తలంచుకొనువారు అనేకులు ఈ ప్రపంచములో ఉంటారు. ఇశ్రాయేలు యొక్క రాజును అభిషేకము చేయులాగున ప్రభువుద్వారా పంపబడిన సమూయేలుయొక్క ఆలోచన, దావీదు యొక్క సహోదరులయితే రాజుగా కనిపించారు. కాని ప్రభువో, అన్నింటిలోను తృణీకరించబడిన దావీదును ఇశ్రాయేలు రాజుగా తలంచారు. మీరు శ్రమలలో ఉండునప్పుడు మిమ్ములను విచారించేవాడును తలంచువాడు ప్రభువు ఒక్కడే అనునది మరచిపోకండి. మనయొక్క జీవితములో సమస్యలు, పోరాటములు, అవసరతలు వచ్చునప్పుడు మనకు చుట్టూ ఉండే మనుష్యులు మనలను మరచి పోవచ్చును. కాని ప్రభువు ఎప్పుడు మనలను మరచిపోకుండా గుర్తుంచుకొనును. అందువల్లనే ఆయన చెప్పుచున్నాడు, “స్త్రీ తన గర్భమున పుట్టిన బిడ్డను కరుణింపకుండ తన చంటిపిల్లను మరచునా? వారైన మరచుదురు గాని నేను నిన్ను మరువను.” (యెషయా 49:15).

కొన్ని సందర్భములలో మనవద్ద నుండి మనలను పోలినవారు, మనలను మరచిపోవునప్పుడు వేదన పడుతాము. చెరశాలలో బంధించబడిన ఫరో యొక్క ప్రధానులకు సపర్యలుచేయునట్లు యోసేపు నియమించబడ్డాడు. వారు ఇద్దరికి వచ్చిన కలల నిమిత్తము వారియొక్క మోహము దుఃఖముగా ఉండుటను యోసేపు చూసి వారితో విషయమును తెలుసుకొని అందుకు భావమును తెలియజేశారు. అది మాత్రము కాదు, “కాబట్టి నీకు క్షేమము కలిగినప్పుడు నన్ను జ్ఞాపకముచెసికొని నాయందు కరుణించి ఫరోతో నన్ను గూర్చి మాటలాడి యీ యింటిలో (చెరశాలలో) నుండి నన్ను బయటికి రప్పించుము. (ఆది.40:14)



అని ప్రధానిని వేడుకొన్నాడు. ప్రధాని, యోసేపు తనకు చేసిన మేలును మరచిపోకుండా గుర్తుచేసుకొని చూసి ఎలాగైన అతనిని ఆ చెరశాలనుండి విడిపించును అని తలంచుకొనుచుండెను కాని జరిగినదేమిటో తెలుసునా? “అయితే పానదాయకుల అధిపతి యోసేపును జ్ఞాపకము చేసికొనక అతని మరచిపోయెను” (ఆది.40:23). లోకము మనుష్యులు మనలను గుర్తుచేసుకొనకపోయినను, పక్షపాతము లేని దేవుడు, మనలను నిజముగా వెదకే వారిగాను మరచిపోని వారుగానున్నారు. రెండు సంవత్సరములు గతించిన తరువాత యోసేపును గుర్తుచేసుకున్న ప్రభువు ఫరోను నిద్రపోనివ్వకుండా తనను మరచిపోయిన ఆ యొక్క పానదాయకుల అధిపతి ద్వారా ఐగుప్తు యొక్క కోటలోనికి యోసేపును తీసుకొని వెళ్ళి హెచ్చించారు. మీరు ఎటువంటి పరిస్థితులలో ఉండినను కలతచెందకుడి! మిమ్ములను తలంచుకొని మిమ్ములను ఆశీర్వదించే ప్రభువు మీకు ఉన్నారు అన్నదానిని ఎప్పటికి మరచిపోకండి. “యెహోవా మమ్మును మరచిపోలేదు ఆయన మమ్మునాశీర్వదించును” (కీర్తనలు 115:12) అన్న వాక్యమునుబట్టి యోసేపును మరచిపోకుండా గుర్తుచేసుకున్న దేవుడు మిమ్మునుకూడా గుర్తుచేసుకొనును.

నాకు ప్రియమైన యవ్వనస్థులారా! నేను నిన్ను మరువనే మరువను అని చెప్పే స్నేహితులు, బంధుమిత్రులు ఏదో ఒక పరిస్థితిలో మిమ్మును మరచిపోవచ్చును. కాని ప్రభువైన యేసు క్రీస్తు ఎన్నటెన్నటికి మిమ్మును మరచిపోని దేవుడు అనునది జ్ఞాపకములో ఉంచుకొనండి. దావీదు, యోసేపు వలె మీరు ఈ లోకములో త్రోసివేయబడి మరువబడి ఉండవచ్చును? కలతచెందకుడి! “నేను నిన్ను మరచి పోజాలను” (యెషయా 44:21) అని చెప్పే దేవుడు మిమ్మును మరచిపోకుండా గుర్తుచేసుకొని ఆశీర్వదించి హెచ్చించును.

JESUS REDEEMS MINISTRIES
యేసు విడిపించుచున్నాడు

# ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము!

**చిత్తూరులో**
D.No. 2-1016, Ist Floor,
Kamlambal Street,
Readspet, Konga Reddy Palli,
Chittoor, A.P., Pin-517001.
**Ph: 94877 34603.**

**హైదరాబాద్ లో**
No. 6-3-1090/C/4,
Rajbhavan Road, Somajiguda,
Hyderabad - 500 082.
**Ph: 040-4202 4222 / 81060 72222 / 73309 72020**

**తిరుపతి లో**
D.No- 19/8/112/5, 3rd Floor,
Celect mobile shop building,
Opposite to ‘Unlimited’ showroom,
Hathiramji Colony,
Tirupathi – 517501
**Ph: 94889 38305**

**Timing: 9:00 A.M. to 7:00 P.M.**

దేశం కొరకు ప్రార్థన చేయండి,
అప్పుడు ప్రభువు మీ దుఃఖమును సంతోషముగా మార్చును.



మిమ్మును ప్రేమతో పిలుచుచున్నవారు,
**సహో. మోహన్ సి లాజరస్**



# ప్రతి అవసరమును తీర్చును

"కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసునందు మహిమలో మీ ప్రతి అవ సరమును తీర్చును" (ఫిలిప్పీ. 4:19). నేడు మీ జీవితములో కనబడుచున్నటువంటి అవసరములు తీర్చుటకు, ప్రభువైన యేసు క్రీస్తు ఇష్టముతో ఉన్నారు. ఆ రోజు కొరతపడిన కనాను ఊరు వివాహము ఇంటిలో నింపిన యేసు క్రీస్తు హృదయము వలె ఈ రోజు మీయొక్క అవసరతలు తీర్చి మిమ్ములను ఆశీర్వదించుటకు మీకు సమీపములో ఆయన నిలబడుచున్నాడు. మీ యొక్క అవసరతలు తీర్చబడుటకు మీరు చేయవలసిన కొన్ని పనులు...

## అవసరమును అంగీకరించండి!

కనాను ఊరు వివాహ గృహములో ద్రాక్షరసము కొరతపడింది, ఆ పెళ్ళి ఇంటివారు "వచ్చియున్న అందరు అతిథులకు ద్రాక్షరసమును ఇవ్వవలెనే ఏమి చేయాలి" అని కలతచెందారు. కాని ద్రాక్షరసము కొరతపడినదానిని దాచిపెట్టకుండ, కొరత పడిన సమాచారము ఆ పెళ్ళి ఇంటిలో అందరికి తెలియుటకు ప్రారంభించింది. కాబట్టి ఆ సమాచారము ఆ పెళ్ళి ఇంటివారికి వచ్చియున్న యేసుక్రీస్తు యొక్క చెవిలో పడి, ఆ అద్భుతము జరుగుటకు కారణముగా ఉనింది.



వారు తమయొక్క అవసరతలను తమలోనే దాచిపెట్టుకొనియుంటే, అక్కడ ఆ అద్భుతము జరిగియుండదు. చాలా మంది ప్రజలు తమలోని లోపములను ఎరుగకుండ ఉండుటను, పరిశుద్ధత లేకుండా ఉండుటను తమను పరిశుద్ధులవలె బయట ప్రదర్శించుకొనుట, సమాధానము లేకుండా ఉండి కూడా తాము సమాధానముతో ఉన్నదానివలె చూపించుకొనుట, వేరొకరితో ఐక్యత లేకుండా ఉన్నాకూడా బయట అందరితో ఐక్యతతో ఉండినట్లు నడించుచుండుట, పలురకాలైన సమస్యలు, భారములు, వ్యాధులు, అవసరతలు ఉండి, అన్నింటిలోను సంపూర్ణముగా ఉండునట్లు తలంచుకొనుచు తమయొక్క లోపములను ఎరుగకుండా ఉండుటను చూచుచున్నాము. దీని నిమిత్తముగానే అనేకులు ప్రభువు అనుగ్రహించే ఆశీర్వాదమును కోల్పోవుచున్నారు. కాబట్టి మీ లోపములను అంగీకరించండి. మీ లోపములు ఏదైనను సరే దానిని మీరు గ్రహించినట్లయితే ఈ రోజే మీ జీవితములో అద్భుతము జరుగుటకు ప్రారంభిస్తుంది.

## అవసరమును యేసుతో చెప్పండి!

కనాను ఊరు పెళ్ళి ఇంటిలో ద్రాక్ష రసము కొరత ఏర్పడినప్పుడు, యేసు క్రీస్తువద్ద ఆయనయొక్క అమ్మగారు వచ్చి, 'వారికి ద్రాక్షరసము లేదు' (యోహాను 2:3) అని చెప్పారు. ఆ మాట తాను ప్రభువైన యేసు క్రీస్తును అక్కడ ఒక అద్భుతమును చేయుటకు ప్రేరేపించింది. ఆ అవసరమును

ఆయన యొద్దకు తీసుకొని రాకుండా ఉండినట్లయితే, అక్కడ అద్భుతము జరిగియుండదు. ఎందుకనగా, అవసరతలను తీర్చగలిగిన శక్తి కలిగినవాడు, ప్రభువైన యేసు క్రీస్తు ఒక్కరే! శర్వశక్తిగల ప్రభువైన యేసు క్రీస్తువద్ద ఆ వార్తను తీసుకొని వెళ్ళినప్పుడు, ఆయన ఆ అవసరమును తీర్చివేసి అక్కడున్న అందరిని సంతోషపరచారు.

నేడు అనేకమైనటువంటి ప్రజలు తమయొక్క అవసరతలను, సమస్యలను, తమయొక్క స్నేహితులవద్దను, పక్క ఇంటివారివద్దను చెప్పి వేదనపడి, ఏడ్చుచుండుట మనము చూడవచ్చును. మీ అవసరతలను పంచుకొనుటకు యేసు క్రీస్తును తప్ప సరైన వ్యక్తి ఎవ్వరూ లేరు. కారణం ఆయన ఒక్కడే మీ మీద మిక్కిలి బాధ్యత గలవాడు. మీమీద ప్రేమతో మిమ్మును గూర్చి చింతించుచున్నాడు (1 పేతురు 5:7) మిమ్ములను మిక్కిలి ప్రేమించేవాడు (1 యోహాను 4:19) మీ కొరకు తనయొక్క ప్రాణమునే ఇచ్చినవాడు (రోమీయులకు 5:8). కాబట్టి మీ అవసరములను ఏదైనను సరే, మనసులోని భారములు ఏదైనను సరే, ధైర్యముగా ఆయనతో చెప్పండి. ఆయన మిమ్ములను ఎన్నటికి అపార్థము చేసుకోడు.



మరచిపోకుండా ప్రభువైన యేసు క్రీస్తువద్ద చెప్పినట్లయితే (లూకా 19:8). కాబట్టి ఆయన యొక్క కుటుంబము రక్షించబడింది" (నిర్గమ. 4:10) అని తనయొక్క బలహీనతను దాచిపెట్టకుండా ప్రభువైన యేసుక్రిస్తు వద్ద చెప్పారు. చూడండి, ఆయనే తన దేవుడైనటువంటి యేసును శక్తితో ఉపయోగించారు. మనోదుఃఖము కలిగినటువంటి హన్నా తనయొక్క హృదయమును దేవుడైన యెహోవా వద్ద మొత్తము కుమ్మరించింది (1 సమూయేలు 1:15). అందువల్లనే ఆమె మిక్కిలి సమాధానముతో తిరిగి వెళ్లింది. అలాగే మీరు కూడా మీయొక్క పాపములను మీ లోపములను మీ అవసరతలను పంచుకొనుటకు సరైన స్థలము ప్రభువైన యేసు క్రీస్తు యొక్క సమూహము మాత్రమే. ఆయనవద్ద దేనిని దాచిపెట్టకండి. మీ పరిస్థితులను అలాగే ఆయనవద్ద చెప్పండి. అద్భుతము చేసే ప్రభువైన యేసు క్రీస్తుయొక్క శక్తిని మీ యొక్క జీవితములోను మీరు గ్రహించవచ్చును.

# యేసు చెప్పినట్లు చెయ్యండి!

కనాను ఊరిలో పెళ్ళి ఇంటిలో ద్రాక్షరశము కొరత ఏర్పడిన సమాచారమును, ప్రభువైన యేసు క్రీస్తు వద్ద చెప్పిన ఆమె తల్లిగారు, అక్కడున్న పనివారికి , "ఆయన తల్లి పరిచారకులను చూచి – ఆయన (యేసు) మీతో చెప్పునది చేయుడనెను". (యోహాను 2:5) అనబడే ఒక ఆజ్ఞను ఇచ్చారు. ఆ ఆజ్ఞకు ఆ పనివారు అలాగే లోబడినారు. అందువల్లనే వారు అక్కడ వారు ఒక అద్భుతమును చూడగలిగారు!

నేటికి అదే ప్రభువైన యేసు క్రీస్తు మీ వద్ద ఏమి చేయమంటున్నారో, దాని ప్రకారముగానే చేయండి. అప్పుడు మీ జీవితములో అద్భుతములను చూచెదరు. ఆయన మీవద్ద, వదిలివేయమనే క్రియలను వదిలివేయండి! గైకొనమని చెప్పే పనులను గైకొనండి! మీ ద్వారా చేయలేని పనులను చేయునట్లుగా, ఆయన ఏ రోజుకూడా మీ వద్ద చెప్పనే చెప్పడు. ఎందుకనగా, మీ యొక్క పరిస్థితి మొత్తము ఆయన బాగానే ఎరిగియున్నాడు! తన బిడ్డ యొక్క తలమీద భారమును ఉంచే ఒక తల్లి, తన బిడ్డ వల్ల ఇంతే మోయుటకవుతుంది అనునది ఎరిగియుండునట్లు, మీ వల్ల ఇంతే చేయుటకవుతుంది అనునది, మీ పరమ తండ్రియైనటువంటి యేసు క్రీస్తు బాగా ఎరిగియున్నారు. కొన్ని సమయములలో, ఆయన చెప్పే విషయములు నమ్మకము లేనిదిగా ఉండవచ్చును! కాని, విశ్వాసముతో దానికి లోబడియుండుడి. ప్రభువైన యేసు క్రీస్తు అక్కడనున్న పనివారియొద్ద, రాతిబానలో నీళ్లు మాత్రము నింపమన్నది మాత్రము కాదు, "ఆ నీటిని ముంచి పంక్తిని విచారించేవారియొద్దకు తీసుకొని వెళ్లి ఇవ్వండి." అని చెప్పారు. చూడండి ఆ పనివారుకూడ, "మనమే కదా ఈ బానను నీటితో నింపాము! ఈ నీటిని ముంచి పంక్తికి తీసుకెళ్లునట్లుగా చెప్పుచున్నారే!" అని చెప్పుకొనుచు సణుగుకొనలేదు. ఆయన యొక్క మాటను అలాగే వారు విశ్వసించారు. వారియొక్క ఆ విశ్వాసమనునది ఆ నీటిని ద్రాక్షరసముగా మార్చివేసినది!

ప్రియమైన యవ్వనస్థులారా, మీ విశ్వాసమే మిమ్ములను అద్భుతములను కనబరుస్తుంది! సందేహపడకుండా, ఆయన యొక్క మాటను అలాగే విశ్వసించండి. నిశ్చయముగా అద్భుతమును చూచెదరు!



# దేవునికి యిష్టానుసారుడైన మనుష్యుడు! దావీదు నిర్లక్ష్యం!

ప్రియమైన తమ్ముడు, చెల్లెల్లారా! మనము తదుపరి ఈ చరిత్ర భాగములో దావీదును శీర్షికగా చేసుకొని ధ్యానించుచు వచ్చుచున్నాము. గడచిన నెల రాజైన దావీదుయొక్క పరిపాలనను గురించి తెలుసుకున్నాము. ఈ నెల దావీదు తన నిర్లక్ష్యమువలన కోల్పోయినవాటిని గురించి చూడవచ్చును. “యెష్షయి కుమారుడైన దావీదును కనుగొంటిని; అతడు నా యిష్టానుసారుడైన మనుష్యుడు” (అపో.13:22) అని చెప్పిన దేవుడైన ప్రభువు చూపుకు కీడైన కార్యమును చేసి, దావీదు దేవుని ఉగ్రతకులోనయ్యాడు. ఇందుకు కారణము రాజైన దావీదుయొక్క నిర్లక్ష్యమే!

## కన్నుల కోరిక

“2 సమూయేలు 11:1, వసంతకాలమున రాజులు యుద్ధమునకు బయలుదేరు సమయమున,” అని ప్రారంభించబడుతుంది. యుద్ధ సమయమున రాజులు యుద్ధమునకు బయలుదేరవలసిన సమయములో, రాజైన దావీదు, తన సైన్యాధిపతి యోవాబును యుద్ధమునకు పంపివేసి, యెరూషలేములో ఉండిపోయాడు. యుద్ధరంగములో అమ్మోనీయులను ఎదిరించి నిలబడవలసిన రాజైన దావీదు యుద్ధసమయమున యుద్ధమునకు వెళ్లలేదు, నిర్లక్ష్యముగా రాజనగరి మిద్దెపైన పైన తిరుగుచుండెను. మిద్దెపైన తిరుగుచుండిన రాజుగారి కంటికి రాజనగరికి దగ్గరలో నివసించిన బత్షెబ అనబడే అందమైన స్త్రీ కనబడెను. వెంటనే ఆ స్త్రీ ఎవరు అని విచారించి, ఆమె తన వీరులలో ఒకడైనటువంటి ఊరియా అనబడేవ్యక్తి భార్య అని తెలుసుకొని, పొరుగువానిదగు దేనినైనను ఆశింపకూడదు (నిర్గమ 20:17) అనబడే ప్రభువుయొక్క నిబంధనను అతిక్రమించి, కన్నుల కోరికకు త్రోసివేయబడి, ఆ స్త్రీని పిలుచుకొని రమ్మనిచెప్పి ఆమెతో తప్పుచేశాడు.

ఆ తప్పును దాచిపెట్టి, ఆ స్త్రీని తన భార్యగా చేసుకొనునట్లు, ఆమెయొక్క భర్తయైనటువంటి ఊరియాను, యుద్ధమునందు హత్యచేయుటకు ప్రణాళికను సిద్ధంచేసి, అమాయకుడును, రాజుకు మిక్కిలి విశ్వాసముగానుండిన ఊరియాను హత్యకూడా చేశారు. తరువాత బత్షేబాను పిలిపించుటని ఆమెను భార్యగా చేసుకొన్నాడు. ఇలా, ప్రభువుయొక్క చూపుకు కీడైన విషయమును ఒకటి తరువాత ఒకటి చేసి, ప్రభువుయొక్క వాక్యమును నిర్లక్ష్యముచేసి, ప్రభువు ఇష్టపడని ఒక పెద్ద ప్రతికూల విషయమును చేశారు దావీదు. (Page No.27) ఇందువలన ప్రభువు మిక్కిలి కోపము కలిగినవాడై, నాతాను అనబడే ప్రవక్తను దావీదునొద్దకు పంపెను ఒక ఉపమానమును చెప్పి దావీదు యొక్క తప్పును తెలియజేశారు. అది మాత్రము కాదు దావీదు చేసిన ఈ కార్యమువలన కత్తి అతని ఇంటిని వదిలి పోదు అని, అతని భార్యలకును ఇదే విధంగా కలుగుతుంది అని ప్రభువు శపించాడు. అప్పుడు దావీదు కీర్తన 51వ అధ్యాయములో వ్రాయబడిన పాప క్షమాపణ ప్రార్థనను వేదనతో పాడి మనస్సు మార్చుకొని దేవాది దేవుని క్షమాపణను పొందుకొన్నాడు. అయినా “ఈ కార్యమువలన ప్రభువుయొక్క శత్రువులు దూషించునట్లు నీవు కారణమైనందువలన, నీకు కలిగిన బిడ్డ నిశ్చయముగా మరణించును” అని ప్రభువు చెప్పారు. దానివలెనె ఊరియాయొక్క భార్య దావీదుకు కనిన మగబిడ్డను మొత్తెను, ఆ బిడ్డ మరణించింది.

దావీదు, “ఊరియా యొక్క సంగతి ఒకటి మినహా ప్రభువు తనకు ప్రభువు తనకు ఆజ్ఞాపించినదానిలోనే తాను ప్రాణముతో ఉండిన రోజంతా ఒకటి కూడ వదలలేదు, ఆయన చూపునకు మంచివాటినే చేయుచు వచ్చెను” (1 రాజా 15:5) అని గ్రంథము రాజైన దావీదును గురించి సాక్ష్యము చెప్పుచున్నది.

ప్రియమైన పిల్లలారా! “తన పనిలో నిపుణతగలవానిని చూచితివా? అల్పులైనవారి యెదుట కాదు వాడు రాజుల యెదుటనే నిలుచును”. (సామెతలు 22:29) అనబడే వాక్యమునుబట్టి. నైపుణ్యముగానుండుటకు కావలసిన విషయములలో జాగ్రత్తగా ఉండండి. ప్రభువు మీ మీద కలిగియున్న నమ్మకము ఏనాటికి చెరిపివేయకండి. ఉద్యోగ సమయములలో పని చేయవలెను; ఆట్లాడే సమయములో ఆట్లాడవలెను (work while you work and play while you play) అన్న సామెత ప్రకారముగా చదువ వలసిన సమయములో చదవండి, కునుకవలసిన సమయములో కునుకండి. రాత్రంతా మేల్కొని, సెల్ ఫోనులో సమయమును ఖర్చు చేసి, చెడు స్నేహములతో పేస్ బుక్, వాట్సప్ అని జీవితమును వృధా చేసుకొనకండి.

ప్రియమైన యవ్వనస్థులారా! దావీదు తనయొక్క నిర్లక్ష్యమువలన ప్రభువు ఉగ్రతకు లోనయినట్లు, మీరు కన్నులతో చూచుట అంతా ఇచ్చ, మీలో ఉండే పరిశుద్ధాత్ముని దుఃఖపరచి పొందుకొనిన అభిషేకమును మరియు మంచి అవకాశమును కోల్పోకండి!



## నయమాను కోపమునకు కారణము ఏమి?

## దానివలన కలిగిన ఫలితము ఏమి?

# నయమాను కోపము

## కోపమునకైన కారణం:


నయమాను కుష్టరోగము అనబడే చర్మవ్యాధి ఉండెను. అతని ఇంటిలో పనిచేసిన చిన్న బాలిక యొక్క విశ్వాసమువలన నయమాను ఎక్కువ దూరము ప్రయాణము చేసి ఎక్కువ బహుమతులను వస్తువులతో ఎలీషానూ చూచుటకు వెళ్లాడు. ఎలీషా బయటికి వచ్చి మనలను ఆహ్వానిస్తాడు అని ఎదురుచూసిన నయమాను ఏమార్పుకు గురయ్యాడు. ఎందుకనగా, ఎలీషా రాకుండా పనివానిని పంపి, నీవు వెళ్లి యోర్దాను నదిలో ఏడు సార్లు మునిగి లేచినట్లయితే స్వస్థపరచబడతావు అని ఎలీషా చెప్పమని చెప్పారు అన్నాడు. దీనిని విన్నవెంటనే నయమాను ఎక్కువగా కోపమునకు కోపపడ్డాడు.

## పరిణామాలు:

నయమాను ఉక్రోషముతో, తిరిగి వెళ్లవలెననుకొన్నప్పుడు, ఆయన యొక్క పనివారు ప్రేమతో మాట్లాడి, సమాధానపరచినందువలన యోర్దానులో ఏడుసార్లు మునిగి లేచి స్వస్థతను పొందుకొన్నారు. దీనిని చూసిన అతడును అతని సేవకులును సంతోషముతో ఆర్భటించారు. అందరు ఆతనియొక్క శరీరములో ఏర్పడిన మార్పును మాత్రమే చూశారు. కాని నిజము ఏమిటనగా ఆయన యొక్క హృదయములో ఏర్పడిన మార్పు గొప్పది. అవును, అతను దేవుడిని అంగీకరించి రక్షణను పొందుకొన్నాడు. ఎలీషాకు ముందు నిలబడి ఇదిగో ఇశ్రాయేలులో ఉన్న దేవుని తప్ప భూమియందంతట వేరే దేవుడు లేడు అని తాను పొందుకొనిన రక్షణను  తెలియజేశాడు. (2 రాజులు 5:17).

ఒకవేళ నయమాను ఆ కోపముతోనే తిరిగి వెళ్ళియుండినట్లయితే జీవితమంతే కుష్టరోగిగానే ఉండేవాడు. అతనియొక్క సేవకులు అతనివలె కోపపడకుండా ప్రశాంతంగా ఆయనకు చెప్పారు. శాంతము మంచిని తీసుకొనివస్తుంది. కోపము నష్టమును కలిగిస్తుంది. కోపము ఒక మంచి విశ్వాసికి అందముకాదు. శాంతము, ప్రశాంతతే అతనికి అందము.

**“కోపపడుడి గాని పాపము చేయకుడి”** (ఎఫెసీయులకు 4:26)




# నోవహును ఓడలో తలచుకొనెను...!

నోవహును అతనియొక్క కుటుంబస్తులును అతనితో ఉండిన అన్ని జంతువులును ఓడలోనికి వెళ్లి 150 రోజులు గడిచిపోయింది. కాని నీటియొక్క శాతం తగ్గలేదు. 40 రోజులు వదలకుండా కురిసిన వర్షములో ఇంకా ఎన్ని రోజులు ఓడలో ఉంటాము అని నోవహును అతని కుటుంబమును కలతతో నిండియుండవచ్చును. కాబట్టి దేవుడు భూమిమీద గాలిని వీచునట్లుచేసెను. నీళ్లు ఇంకుటకు ప్రారంభించింది. ఓడ అరారాతు కొండ మీద నిలిచింది. 1 సంవత్సరము 10 రోజులు నోవహును ఆయన యొక్క కుటుంబమును ఓడలో ఉండినట్లుగా లేఖనము చెప్పుచున్నది. దేవునికి లోబడిన నోవహును ఆయన కుటుంబమును ఆయనవద్దనే ఓడలో ఉండిన అన్ని అడవి జంతువులును అన్ని దేశజంతువులను ప్రభువు తలంచుకొన్నారు (ఆది.8:1)



**ప్రియమైన యవ్వనస్థులారా! “జీవితములో ఎటువంటి అభివృద్ధి లేకుండా అదే స్థలములోనే ఉన్నాను. దేవుడు నన్ను మరచిపోయారు, నన్ను చేయి వదలి వేశాడు” అని తలంచి కలతచెందుచున్నారా? నోవహును, కుటుంబమును తలంచుకొనిన దేవుడు మిమ్ములను తలంచుకొనక పోవునా?**



తగిన కాలము వచ్చువరకు దేవుడు అన్నాయొక్క గర్భమును మూసివేసెను అన్నదానిని ఎరుగని పెనిన్నా. హన్నాను నిర్లక్ష్యముగా తలంచి ఆమెను దుఃఖపరచి, బాధపరచెను. ఆ వేదనను అవమానమును తట్టుకొనలేక ప్రభువుయొక్క ఆలయములో వెళ్ళిన హన్నా, దేవునియొక్క సమూహములో బహు దుఃఖాక్రాంతురాలై ఏడ్చి తన హృదయమును కుమ్మరించి ప్రభువును చూచి విన్నపమును చేసి ఒక మ్రొక్కుబడిని చేసెను. ప్రభువు ఆమెను గుర్తుచేసుకొనెను. ఆమె గర్భవతియై ఒక కుమారుని కని, ప్రభువు వద్ద ఆయనను అడిగాను అని చెప్పి అతనికి సమూయేలు అని పేరుపెట్టేను.  మరల 3 కుమారులను 3 కుమార్తెలను ఇచ్చి ప్రభువు ఆమెను గుర్తుచేసుకొనెను! (1 సమూయేలు 1-20)


**ప్రియమైన యవ్వనస్థులారా! నిందలు, అవమానములు వచ్చినను ప్రభువుయొక్క పనికొరకు వేచియుండవలెను. దేవుడిని ఆనుకొనియుండవలెను. అప్పుడు హన్నాను గుర్తుచేసుకొనిన ప్రభువు మిమ్ములను గుర్తుచేసుకొనును!**

# హన్నాయొక్క కన్నీటిని గుర్తుచేసుకొనెను...!

# యెహెజ్కేలును మరణ పడుకలో గుర్తుచేసుకొనెను....!

యెహెజ్కేలు కురుపు రోగముచ్చేత బాధించబడి మరణించే స్థితిలో ఉన్నాడు. యెషయా ప్రవక్త "నీవు మరణించబోవుచున్నావు, నీ ఇల్లంతటిని చక్కబెట్టుకొనుము" అని చెప్పినప్పుడు, యెహెజ్కేలు గోడతట్టు తిరిగి కన్నీటితో "యెహోవా, యథార్థ హృదయుడనై, సత్యముతో నీ సన్నిధిని నేనెట్లు నడుచు కొంటినో, నీ దృష్టికి అనుకూలముగా సమస్తమును నేనెట్లు జరిగించితినో కృపతో జ్ఞాపకము చేసికొనుమని" అని కన్నీటితో ప్రార్థించెను. అప్పుడు ప్రభువు "నీవు కన్నీళ్లు విడుచుట చూచితిని; నీ ప్రార్థన నేనంగీకరించియున్నాను; నేను నిన్ను బాగుచేసెదను; మూడవదినమున నీవు యెహోవా మందిరమునకు ఎక్కి పోవుదువు. ఇంక పదునయిదు సంవత్సరముల ఆయుష్యము నీకిచ్చెదను" అని యెహెజ్కేలు రాజుకు తెలియజేయునట్లు యెషయా యొద్ద చెప్పారు. అంజూరపు చెట్టు పండ్లముద్దను తీసుకొనివచ్చి కురుపుమీద వేసిన తరువాత యెహెజ్కేలు బ్రతికెను (2 రాజులు. 20:1-7). యెహెజ్కేలు మొఱను ఆలకించి ఆయనకు 15 సంవత్సరములు దేవుడు అయుష్యమును ఆయనకు అనుగ్రహించెను.

**ప్రియమైన యవ్వనస్థులారా! మీరు, మీ స్నేహితుడో, బంధువో ఏదో ఒక రోగముతో చిక్కబడి మరణకరమైన స్థితిలో ఉన్నారా? యెహెజ్కేలును గుర్తుచేసుకున్న దేవుడు మిమ్ములను కూడా గుర్తుచేసుకొనును!**





మోషే దేవుని వద్ద ఉన్న పది ఆజ్ఞలను తీసుకొని వచ్చుటకు ఆలస్యమైనందువలన ఇశ్రాయేలు ప్రజలు తమకొరకు ఒక బంగారు దూడను తయారుచేసి, దానిని మ్రొక్కుటకు ప్రారంభించినప్పుడు, దేవుని ఉగ్రత ప్రజలమీదకు లేచినది. దేవుడు మోషేవద్ద "మీరు లోబడనొల్లని ప్రజలు; ఒక క్షణమాత్రము నేను మీ నడుమకు వచ్చితినా, మిమ్మును నిర్మూలము చేసెదను" (నిర్గమకాండము 33:5) అని చెప్పినప్పుడు, "కాబట్టి నీ కటాక్షము నా యెడల కలిగినయెడల నీ కటాక్షము నాయెడల కలుగునట్లుగా దయచేసి నీ మార్గమును నాకు తెలుపుము. అప్పుడు నేను నిన్ను తెలిసికొందును; చిత్తగించుము, ఈ జనము నీ ప్రజలేగదా అనెను." అని వేడుకొన్నాడు (నిర్గమ 33:13). అప్పుడు ప్రభువు "నా కన్నులలో నీకు కృప కలిగినది" అని చెప్పి వారిని గుర్తుచేసుకొనెను. ప్రజలు నాశనమునుండి కాపాడబడ్డారు.

**ప్రియమైన యవ్వనస్థులారా! అప్పుడు మోషే తన ప్రజలకొరకు బ్రతిమాలుకొని ప్రార్థించినప్పుడు, ప్రభువు ప్రార్థనను విని ఇశ్రాయేలు ప్రజలను గుర్తుచేసుకొనెను. నేడు పాపములో నానిపోవుచున్న నీ దేశపు ప్రజలను ప్రభువు గుర్తుచేసుకొనుటకు నీ ప్రార్థన ఎంతో అవసరము?**

# మోషేనిమిత్తము ఇశ్రాయేలు ప్రజలను గుర్తుచేసుకొనెను....!

# ప్రార్థించే హస్తముతో

## నవంబరు 2023









1. దేశము మొత్తములో పాఠశాల చదువును మధ్యలో వదిలివేసినవారి సంఖ్య 12.53 లక్షలు. వీరు పాఠశాల చదువును పునఃప్రారంభించుటకు ప్రార్థించండి.

2. ప్రపంచ బియ్యం ఎగుమతిలో 40%కు ఎక్కువైన భాగమును కలిగియున్న ఇండియాలో, బియ్యం కొరత రాకుండునట్లు ఆహారము ఉత్పత్తి ఎక్కువగుటకు ప్రార్థించండి.

3. ఇండియాలో గడచిన 2021వ సంవత్సరము మాత్రము, ఒక లక్ష 64 వేలకు 333 మంది ఆత్మహత్య చేసుకొనియున్నారు. ఆత్మహత్య ఆత్మ మన దేశమును వదిలి బయటికి వెళ్ళునట్లు ప్రార్థించండి.

4. ఆత్మ హత్య చేసుకొనేవారిలో 65% మంది 18 వయసు మొదలుకొని 45 వయస్సుగలవారుగా ఉన్నారు. యవ్వన తరాన్ని ఆత్మహత్య చేసుకొనుటకు ప్రేరేపించే ఆత్మలు పూర్తిగా నశించునట్లు ప్రార్థించండి.

5. వరకట్న వేదింపులవల్ల 23 వేల 179 మంది ఆత్మ చేసుకొనియున్నారు. వరకట్న వేధింపులు మనదేశమును వదిలి పూర్తిగా వెలివేయబడునట్లు ప్రార్థించండి.

6. ఇండియాలో ప్రతిరోజు 82 మంది హత్య చేయబడుచున్నారు. హత్యకు ప్రేరేపించే ఆత్మలు బంధించబడునట్లు ప్రార్థించండి.

7. ఒక గంట సేపటికి 11 కిడ్నాప్ సంఘటనలు జరుగుచున్నది. ప్రతిరోజు 264 మంది తరలించబడుచున్నారు. కిడ్నాప్ సంఘటనలు నిర్మూలమగునట్లు ప్రార్థించండి.

8. ఒక సంవత్సరములో సుమారు 29 వేల మంది హత్య చేయబడుచున్నారు. హత్య చేయుటకు ప్రేరేపించు ఆత్మలు నశించునట్లు ప్రార్థించండి.

9. హత్య చేసే ఆలోచన కలిగినవారు విడుదలపొందుకొనునట్లు, హత్యానేరములు నివారించబడునట్లు ప్రార్థించండి.

10. ఆస్తి తగాదా, కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్య, తప్పుడు సంబంధాలు, ప్రేమ ఓటమి వంటి కారణముల కొరకు అనేకులు ఆత్మహత్య చేసుకొనుచున్నారు. వీరు మారు మనస్సు పొందుకొనునట్లు ప్రార్థించండి.

11. హత్య చేయుట ద్వారా రక్తము చిందించబడునట్లు ప్రేరేపించే సాతాను తంత్రములు నశించబడునట్లు ప్రార్థించండి.

12. ఇండియాలో గల CBI, NIA మరియు ED శాఖలో ఉండే అధికారులు రక్షించబడునట్లు ప్రార్థించండి.

13. విచారణ శాఖ మొత్తము దేవుని పాలన కలుగునట్లు, అధికారులు నిజాయితిగా పక్షపాతము లేకుండా పనిచేయునట్లు ప్రార్థించండి.

14. మత్తు అలవాటుకు 16 వయస్సు మొదలుకొని 25 వయస్సు వరకు గల యవ్వనస్థులు బానిసలగుట పూర్తిగా నివారించబడునట్లు ప్రార్థించండి.

15. ఇండియాలో సుమారు 10 కోట్ల మంది మత్తు పదార్థాలను ఉపయోగించుటలో బానిసలైయున్నారు. వీరు ఈ బానిసత్వమునుండి బయట పడునట్లు ప్రార్థించండి.












16. ఇండియాలో మత్తు పదార్థాలు ఉపయోగించే రాష్ట్రాలలో పంజాబ్ మొదటిస్థానములో కలదు. ఈ రాష్ట్రములో ఉజ్జీవముకొరకు ప్రార్థించండి.

17. మత్తు పదార్థాలు ఉపయోగించుటవలన హృదయము, కడుపు, ఊపిరితిత్తులు, మెదడు సంబంధిత సమస్యలు, జ్ఞాపక శక్తి మందగించడం వంటివి ఏర్పడి మరణము కలుగుట నివారించుటకొరకు ప్రార్థించండి.

18. మత్తు పదార్థాలను ఇండియాలో తరలించే Mafia గ్యాంగులు నశించునట్లు ప్రార్థించండి.

19. సంఘ నాయకులు, పరిచారకులు మరియు విశ్వాసులు నూతన అభిషేకముతోను శక్తితోను నింపబడునట్లు ప్రార్థించండి.

20. సంఘాలలో ఉండే జాతి సమస్య మరియు వేర్పాటువాదాలు సంపుర్తిగా నశించునట్లు ప్రార్థించండి.

21. సంఘాలలో ఉజ్జీవముకొరకు కనబడే ఆటంకములు తొలగి, పరిశుద్ధాత్ముడు కురిపించునట్లు ప్రార్థించండి.

22. ఉజ్జీవములో 5 రకాలైనటువంటి పరిచారకులను (అపొస్తలులు, సువార్తికులు, కాపరులు, బోధకులు మరియు ప్రవక్తలు) దేవుడు శక్తితో ఉపయోగించునట్లు ప్రార్థించండి.

23. ప్రపంచం మొత్తం సువార్తను ప్రకటించే పనిని సంఘాలు నిజాయితిగా నెరవేర్చునట్లు ప్రార్థించండి.

24. సంఘాలు మరియు పరిచారకులకు వ్యతిరేకముగా లేచే మోసకరమైన దురాత్మశక్తులు, మంత్రశక్తులు నశించునట్లు ప్రార్థించండి.

25. ఇండియాలో ఓటువేసే 94.5 కోట్ల ప్రజలు తమయొక్క ఓట్లను సరైన పద్ధతిలో ఉపయోగించుకొనునట్లు ప్రార్థించండి.

26. ఇండియాలో గల 94.5 కోట్ల యవ్వనస్థులు తమయొక్క నియోజకవర్గాలలో సరైన వ్యక్తులను ఎన్నుకొనుటకు ప్రార్థించండి.

27. 2024వ సంవత్సరము జరుగబోయే పార్లమెంటు ఎన్నికలలో దేవుని పాలన కలుగునట్లు, ప్రభువుకు చిత్తమైనవారు ఎన్నుకొనబడునట్లు ప్రార్థించండి.

28. ఎన్నికలకు సిద్ధపడే పార్టీలు, ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాలుపంచుకొనకుండునట్లు ప్రార్థించండి.

29. సామాజికమాధ్యమాలు తప్పుడు విషయాలను ప్రచారం చేసి ప్రజలను గందరగోళము చేయకుండునట్లు ప్రార్థించండి.

30. ఎన్నికల సంఘం, పార్టీలకు పక్షపాతములేకుండా సరైన పద్ధతిలో పనిచేయునట్లు ప్రార్థించండి.

**ప్రతిరోజు ఒక నిమిషము
తీసుకొని ఆ యొక్క తేదీలో
ఇవ్వబడిన ప్రార్థనవిన్నపముకొరకు
పూర్తిమనస్సుతో శ్రద్ధతో ప్రార్థించండి!**

# Coffee with పాత్రికేయుడు



## పన్నెండు సంవత్సరములు రక్తస్రావము రోగముగల స్త్రీ

పరిశుద్ధ గ్రంథములో పేరు సూచించబడకుండా తమయొక్క చర్యలద్వారా తెలియజేయబడినవారు అనేకులు. వారిలో తనను ముట్టిన వ్యాధిపేరును బట్టి, తాను వేదనపడిన సంవత్సరముల ద్వారాను ఖర్చు ద్వారాను తెలియజేయబడిన ఒక స్త్రీ తాను ఆ రక్తస్రావముగల స్త్రీ. ఈమె యేసును నేరుగా చూచుటకు ముందుగానే ఆయనను గురించి విన్న చర్యల ద్వారానే అలాగే విశ్వసించెను. శరీరము బలహీనముగానుండినను, విశ్వాసములో స్థిరముగా ఉండినందువలన గొప్ప విశ్వాస వీరురాలిగా క్రొత్త నిబంధనలో చూడబడుచున్నది. మొదటి మూడు సువార్తలలో ఈమెను గురించి వ్రాయబడియున్నది (మత్తయి 9:20-22; మార్కు 5:25-34; లూకా 8:43-48). ఈ విశ్వాస మగువతో సంభాషణ కల్పనా భాగమును క్రింద చూద్దాము.

**పాత్రికేయుడు:** వందనాలు సహోదరి !

రక్త స్రావముగల స్త్రీ: వందనాలు !

**పాత్రికేయుడు**: మిమ్మల్ని గురించిన వివరములను కొంచెం చెబుతారా?

ర.స్రా.స్త్రీ: సహోదరుడా, నేను రక్తస్రావము వ్యాధితో బాధించబడ్డాను. ఎంతో వైద్యులను కలిసి, నాయొక్క ఆస్తిని అంతా వైద్యముకొరకే ఖర్చుచేశాను. కాని ఒకరైనను నన్ను స్వస్థపరచలేదు. ఈ వ్యాధి యొక్క కష్టము ఒక సంవత్సరం రెండు సంవత్సరాలు కాదు, పన్నెండు సంవత్సరాలు. నేను గడచిన వచ్చిన బాట చాలా కఠిణమైనది.

**పాత్రికేయుడు:** మీయొక్క సహించే తత్వము చాల మెచ్చుకోతగినది. ఒక చిన్న తలనొప్పి వస్తేనే చనిపోతాను అని చెప్పేవారి మద్యలో వేదనతో 12 సంవత్సరములు ఎలా గడిపారు?

ర.స్రా.స్త్రీ: అయ్యా ! నేను పడిన కష్టము అంతా ఇంతా కాదు. నా వ్యాధివలన నేను ఎవ్వరిని ముట్టుకోకూడదు, ఎవరు నన్ను ముట్టుకోకూడదు. అలా కాదని ముట్టినట్లయితే అపవిత్రమైపోతారు. నేను ఏదైన వస్తువులను ముట్టినట్లయితే కూడా అది అపవిత్రమైపోతుంది (లేవీ 15:25-28). కాబట్టి నేను ప్రార్థన మందిరాన్నికో, ఏ ఒక పండుగకో, కుటుంబ పండుగకో వెళ్లలేను, నా ఇంటిని వదిలి బయటికి రాలేదు. వ్యాధితో హింసకన్నా, ఒంటరితనమే నన్ను ఎక్కువగా బాధించింది. ప్రతిరోజు స్వస్థతను పొందుకొనుటకు పలు రకాలుగా ప్రయత్నము చేసి కూడా ఓటమినే చూశాను. ప్రజలు నన్ను ద్వేషించారు. తృణీకరించబడిన పరిస్థితి, కన్నీరు... కన్నీరు.... కన్నీటితో నేను ప్రతిరోజును గడుపుతూ వచ్చాను.

**పాత్రికేయుడు:** దయనీయమైన స్థితి... సరే, స్వస్థతను పొందుకొనుటకు 'యేసు' అనబడే ఒక మార్గము కలదు అన్నదానిని ఎలా తెలుసుకున్నారు?

ర.స్రా.స్త్రీ: యేసు కుష్ఠరోగులను స్వస్థపరచినదానిని, గ్రుడ్డివారికు చూపు కలుగజేయుటను, చెవిటివారిని వినబడునట్లు చేయుటను, తీరని కఠిణకరమైన రోగములను స్వస్థపరచుటను నాయొక్క ఇరుగు పొరుగువారు మరియు బంధువులు మాట్లాడుచుండిన దానిని విన్నాను. అప్పుడు నేను జీవించగలను అన్నటువంటి నమ్మకము నాకు కలిగింది. మాత్రమే కాదు ఆయనయొక్క వస్త్రము యొక్క చెంగును ముట్టిన వారు కూడ స్వస్థతను పొందుకొన్నారు (మార్కు 6:56) అనునది విన్నప్పుడు ఆశ్చర్యపడ్డాను. కాబట్టి రోగులను స్వస్థపరచే శక్తి యేసు వద్ద కలదు అనునది స్పష్టముగా గ్రహించాను. యేసును ఎలాగైన కలుసుకొని స్వస్థత పొందుకొనవలెను అని నా హృదయములో నిర్ణయించుకున్నాను.

**పాత్రికేయుడు:** యేసు క్రీస్తును ఎలా కలుసుకున్నారు? మీ ఇంటికి ఆహ్వానించారా?



ర.స్రా.స్త్రీ: యేసును ఎలాగైన కలుసుకొనవలెనని నా మనస్సులో కోరిక కలిగింది. కాని నేను 'అపవిత్రమైనదానిని' అని సమాజముచేత తృణీకరించబడినదానిని. కాబట్టి నా ఇంటికి యేసు వస్తారా? అని నాకు ప్రశ్న కలుగుతూ ఉనింది. అలాగే యేసు వస్తే కూడా, ప్రజలు అనుమతించరు. విశ్రాంతి దినమున గూనిగల స్త్రీని స్వస్థపరచినందుకు పారంపర్యమును మీరారు అని యేసుతో వాగ్వావాదము చేసి ప్రార్థన మందిరపు నాయకుడివలె ఎవరైన యేసును నిందిస్తారే. నా వల్ల ఎంత మందికి ఇబ్బంది? అని పలురకాలుగా నాలో ఆలోచించాను. అందరు ఉండే స్థలములకు వెళ్ళుటకు నాకు నిషేధం విధించబడియున్నది. ఒక వేళ ఎవరైన నన్ను కనుగొన్నారంటే, రాయితో కొడతారే! అని కూడా భయపడ్డాను. కాని యేసు చుట్టు ఎల్లప్పుడు విస్తారమైన గుంపు ఉండేది. కాబట్టి 'ఎవరికి తెలియకుండా రహస్యముగా గుంపులో గుంపుగా వెళ్లి యేసు యొక్క వస్త్రమును ముట్టి మరల తిరిగి వచ్చేయాలి' అని నిర్ణయించుకున్నాను.

**పాత్రికేయుడు:** మీయొక్క ఆలోచన శక్తి అపారము! తరువాత ఏమి జరిగింది?

ర.స్రా.స్త్రీ: నా యొక్క నిర్ణయము చొప్పున అన్ని చక్కగా జరిగింది. నేను ఎదురు చూసినట్లుగానే యేసు యొక్క వస్త్రమును ముట్టాను ఆయన యొక్క శక్తిచేత నా యొక్క రక్తస్రావము ఆ నిమిషమే ఆగిపోయింది. నేను స్వస్థత పొందుకొన్నాను. నేను పొందుకొన్న సంతోషమునకు హద్దే లేదు. సంతోషముతో గెంతులు వేయాలనిపించింది. కాని నా యొక్క వ్యాధి అందరికి తెలిసినట్లయితే, నాకే కదా అవమానము అని నన్ను అదుపుచేసుకున్నాను. ఆ స్థలమును వదిలి నేను దూరమవుటకు ప్రయత్నించుచున్నప్పుడు, యేసు క్రీస్తు నా వస్త్రమును ముట్టినది ఎవరు? అని ఒక ప్రశ్నను అడిగారు. అంతే, నా హృదయము వణికిపోయింది. నేను ఆయనకు ముందుగా కూర్చొని నిజమంతా చెప్పేశాను. తరువాత యేసు నన్ను చూసి; నీ విశ్వాసము నిన్ను రక్షించింది, నీవు సమాధానముతో వెళ్ళుము, నీ వేదన తొలగి, స్వస్థపరచబడ్డావు అన్నారు. తరువాత నా హృదయములో ఆదరణ, సంతోషము, సమాధానము నిండుకొనినది. యేసును కలిసిన తరువాతనే నా కన్నీటి జీవితము మాయమైంది సంతోషకరమైన జీవితము ప్రారంభమయ్యింది.

**పాత్రికేయుడు:** ఎంత అద్భుతమైన సాక్ష్యము! కృతజ్ఞతలు సహోదరి....

ర.స్రా.స్త్రీ: కృతజ్ఞతలు శెలవు తీసుకుంటున్నాను.

**పాత్రికేయుడు:** విశ్వాసమనునది నమ్మబడేవారి హృదయము, కనబడని వాటి యొక్క నిశ్చయతగానున్నది అని, తాను స్వస్థతను పొందుకొనుటకు ముందుగానే యేసుని గురించి విన్నదానిని అలాగే విశ్వసించి దాని ద్వారా పొందుకొనిన దైవీక స్వస్థత! 'వ్యాధి వచ్చేసిందే' అన్న తగ్గింపు మనస్తత్వము తనను అధిగమించకుండా ఓటమిని గెలిచిపోన ధైర్యమైన వైఖరి! చాలా వైద్యులను కలిసికూడా స్వస్థత కలగలేదు అని అలసిపోకుండా స్వస్థతను పొందుకొనువరకు అధిగమించిన పట్టువదలని తత్వము వంటి విషయములు పన్నెండు సంవత్సరములు రక్తస్రావముగల స్త్రీ యొద్ద మనము నేర్చుకొనవలసినది.

**ప్రియమైన యవ్వనస్థులారా! ఎవరో ఒకరు యేసును గురించి చెప్పిన సాక్ష్యము, ఒక రక్తస్రావముగల స్త్రీ యొక్క జీవితములో గొప్ప అద్భుతము జరుగుటకు కారణముగా ఉన్నింది. మీరు కూడ యేసు చేసిన అద్భుతమును మీయొక్క స్నేహితులు ఇరుగు పొరుగు వారితో పంచుకొనునప్పుడు అది మిక్కిలి ఫలితమునిస్తుంది.**

ఆలోచనలో గొప్పవారు!

# కంటిపాపయొక్క కన్నీరు

పరిశుద్ధగ్రంథములో ఇశ్రాయేలు ప్రజలకు ఎదురుగా యుద్ధములు, పోరాటములు, ఇక్కట్లు వచ్చినప్పుడు వారికొరకు ప్రభువు అమలు చేసిన యుద్ధమును గురించి ఈ "ఆలోచనలో గొప్పవారు" అనబడే శీర్షికలో మనము చదువుచున్నాము. ఈ నెల, ఇశ్రాయేలు ప్రజలు త్రాగుటకు నీరు లేకుండా ఇక్కటులో ఉండినప్పుడు ఆలోచనలో గొప్పవారు అయినటువంటి దేవుడు మోషేకు అనుగ్రహించిన ఆలోచనచేత జరిగిన అద్భుతమును గురించి చూడబోవుచున్నాము.

ప్రభువు ఇశ్రాయేలు ప్రజలను ఐగుప్తునుండి పిలిచుకొని వచ్చినప్పటినుండి ఏమేమి అద్భుతములను వారికి చేసెను. అందులోగల ఎర్రసముద్రమును రెండుగా చీల్చెను, మారా యొక్క నీటిని మధురముగా మార్చుట, ఆకాశమునుండి మన్నాను కురిపించుట వంటివి ముఖ్యమైనవి. వీటికి తరువాత నిర్గమకాండము 17వ అధ్యాయము ప్రభువుయొక్క మాటనుబట్టి ఇశ్రాయేలీయులు సీనాయి అరణ్యమునకు బయలుదేరి వెళ్ళి, రెఫీదీములో దిగారు. ఎక్కువ దూరము ప్రయాణించి అలసిపోయి వచ్చినవారికి తమయొక్క దాహమును తీర్చుకొనుటకు అక్కడ త్రాగునీరు లేదు. దీనివల్ల ఇశ్రాయేలు ప్రజలు మిక్కిలి కోపగించుకొని మోషేకు వ్యతిరేకముగా సణుగుకొని వాదులాడారు. అప్పుడు మోషే యెహోవాకు మొఱపెట్టుచు "ఈ ప్రజలను నేనేమి చేయుదును? కొంతసేపటికి నన్ను రాళ్లతోకొట్టి చంపుదురనెను." (నిర్గమ 17:4).

అప్పుడు ప్రభువు ఇశ్రాయేలుయొక్క ఈ ఇక్కటైన పరిస్థితిలోను మోషేయొక్క దుస్థితిని పోగొట్టుటకు, మోషేకు ఒక గొప్ప ఆలోచనను ఇచ్చి నడిపించారు. అదేమనగా "నీవు ఇశ్రాయేలీయుల పెద్దలలో కొందరిని తీసికొని ప్రజలకు ముందుగా పొమ్ము; నీవు నదిని కొట్టిన నీ కర్రను చేత పట్టుకొని పొమ్ము. ఇదిగో అక్కడ హోరేబులోని బండమీద నేను నీకు ఎదురుగా నిలిచెదను; నీవు ఆ బండను కొట్టగా ప్రజలు త్రాగుటకు దానిలోనుండి నీళ్లు బయలుదేరునని మోషేతో సెలవియ్యగా మోషే ఇశ్రాయేలీయుల పెద్దల కన్నుల యెదుట అట్లు చేసెను" (నిర్గమ 17:5,6). ప్రభువు ఆజ్ఞాపించినట్లుగానే మోషే కొంతమంది పెద్దమనుష్యులను తనతో తీసుకొనివెళ్లి, నైలు నదిని కొట్టిన తన కర్రను చేతపట్టుకొని హోరేబులో ఉండే బండను కొట్టాడు. అప్పుడు బండనుండి విస్తారమైన నీరు ఊరింది. దానివలన ఇశ్రాయేలు ప్రజలు తమ దాహమును తీర్చుకొన్నారు.

**ప్రియమైన యవ్వనస్థులారా ఇక్కట్లమధ్యలో పోరాటముల మధ్యలో మీరు ఉండునప్పుడు ఇశ్రాయేలు ప్రజల వలె సణుకొనకుండా. మనుష్యులయొద్ద వాదులాడకుండా, మోషేవలె ఇంతవరకు మిమ్ములను అద్భుతముగా నడిపించిన ప్రభువును చూచి మొఱపెట్టుకోండి. ఆయనే మన నిత్యము నీరునిచ్చుకొండ. ఆయనే మనకు సహాయము చేయువాడు. ఆయన వద్ద నుండి మనకు అన్ని రకాలైనటువంటి ఆశీర్వాదములును పొర్లిపారును. నిత్య సమాధానమైనటువంటి పభువును నిదానించి చూడండి! మీ యొక్క అవసరతలు అన్ని తీర్చబడుతుంది!**



# పత్మాసు ద్వీపము



ప్రియమైన యవ్వనస్థులారా! లేఖనాల దేశములు అనబడే శీర్షికలో ప్రతినెల లేఖనములో పొందుపరచబడియున్న కొన్ని దేశములను అందులోని ప్రత్యేకాంశములను పట్టణములను గురించి కొన్ని ఆసక్తికరమైన సమాచారములను మీరు చదివి తెలుసుకొనుచున్నారు! మనము గడచిన నెలలలో చూసిన కొన్ని దేశముల వలె ఈ స్థలము కూడా ప్రసిద్ధి చెందినది కాదు అయినాకూడా, గ్రంథమును ప్రేమించే ప్రతి ఒక్కరికి ఇది కొత్తదిగాను ముఖ్యమైనదిగాను ఉన్నది. అవును! అదే "పత్మాసు ద్వీపము".

## పరిచయము:

◂ పత్మాసు ద్వీపము ఏజియన్ సముద్రములో గల ఒక గ్రీకు ద్వీపము. ఇది డొడేకానిస్ కార్యాలయమునకు ఉత్తరదిక్కున గల ద్వీపములలో ఒకటి.

◂ యేసు శిష్యులలో ఒకడైనటువంటి అపోస్తలుడైనటువంటి యోహాను, క్రీస్తును ప్రసంగించినందువలన చాల ఉపద్రవములకు లోనయ్యారు. తరువాత ఆయనకు మరణ శిక్ష విధించుటకు బదులుగా ఈ పత్మాసు ద్వీపములో తీసుకెళ్ళి వదిలివేయబడినాడు.

◂ జీవితము ముగియుచున్న దశలో అనుకున్న స్థలములోనే, నేడు పరిశుద్ధ గ్రంథములో చివరి లేఖనమైనటువంటి ప్రకటన గ్రంథముయొక్క మాటలు ఆయనకు దొరికింది.

"మీ సహోదరుడను, యేసునుబట్టి కలుగు శ్రమలోను రాజ్యములోను సహనములోను పాలివాడనునైన యోహానను నేను దేవుని వాక్యము నిమిత్తమును యేసును గూర్చిన సాక్ష్యము నిమిత్తమును పత్మాసు వీపమున పరవాసినైతిని" (ప్రకటన. 1:9)

## ప్రత్యేక అంశాలు:

◂ గ్రీకు దేశములో గల ఈ పత్మాసు ద్వీపము, ప్రపంచములో అతి ముఖ్యమైన పరిశుద్ధమైన స్థలములలో ఒకటి.

◂ దీని ప్రకృతి అందము గల స్థలము. పలు ఆసక్తికరమైన స్థలములు ఇక్కడ కలదు.

◂ "ది అపోకలిప్స్ గుహ" (THE CAVE OF THE APOCALYPSE) అందులో గుర్తించతగిన ఒకటవుతుంది.

◂ ఈ గుహనుండే యోహానుకీ మహా గొప్ప సమాచారములు తెలిసింది.

◂ ఇంకా, ఈ శతాబ్దము ప్రారంభములో ఇది యునెస్కో (UNESCO) ప్రపంచ పారంపర్య స్థలముగా ప్రకటించబడింది.

ప్రియమైన యవ్వనస్థులారా! ఆనాటి పరిచర్య జీవితము ముగిసింది అన్న స్థితికి వచ్చిన యోహానుకు ప్రభువు అనుగ్రహించిన దర్శనములు, ఎవరు పొందుకొనని నిధి అవుతుంది. ఈనాటికి నీ జీవితము ముగిసింది అని తలంచుచున్నావా? ధృఢముగా ఉండు, యోహానును అద్భుతముగా నడిపించినవారు నిన్ను కూడ అతిశయముగా నడిపించును.

